రేపు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ స్మారక విగ్రహాన్ని ఈ నెల 26న మండలంలోని తాటికొండలో ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని నిర్వహణ కమిటీ కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య తెలిపారు. ఈ మేరకు ఆయనతోపాటు రజక సంఘం నాయకులు అక్కనపల్లి సత్తయ్య, డ్రైవర్ వెంకటయ్య మంగళవారం రాత్రి హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి ఆహ్వానించారు. దీనికి కడియం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. చరిత్ర కలిగిన తాటికొండలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని అందించిన స్థానిక సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26న ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేపడుతారని పేర్కొన్నారు. దీనికి నియోజకవర్గంలోని రజకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యుడు బస్వరాజు సారయ్య, రజక చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి మదార్, గౌడ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ పాల్గొనున్నట్లు వారు తెలిపారు.

జాతర ఆదాయం రూ.3.94లక్షలు

పాలకుర్తి, జనవరి 24 : మండలంలోని ఎల్లమ్మగడ్డ శివారులో ఇటీవల జరిగిన ఆలేటి ఎల్లవ్వ జాతర ద్వారా రూ.3,94,514 ఆదాయం సమకూరిందని బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతర హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను సిబ్బందితో లెక్కించారు. హుండీల ద్వారా రూ.2,06,014 లభించాయని నాగభూషణం పేర్కొన్నారు. జాతరలో దుకాణాల ఏర్పాటు, కొబ్బరికాయల విక్రయం ద్వారా రూ.1,23,000, పుట్టు వెంట్రుకలకు రూ.6,500, ఎల్లమ్మ పట్నాలకు రూ.59 వేలు సమకూరాయని తెలిపారు. ఆలేటి ఎల్లవ్వ జాతరకు వచ్చిన భక్తులు హూండీల్లో పెద్ద ఎత్తున కానుకలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, వార్డు సభ్యులు బత్తిని పరశురాములు, కుంట శ్రీనివాస్, సోమ సత్యం, శివరాత్రి కొమురయ్య, గుడికందుల నాని, మాడరాజు భాస్కర్, మేడిద ప్రశాంత్, మంద ఎల్లయ్య, అనిల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే సంత్ సేవాలాల్ ట్రస్ట్ లక్ష్యం

పాలకుర్తి, జనవరి 24 : ప్రజలకు సేవ లందించడమే సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మ పరిరక్షణ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని, ఇందుకనుగుణంగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు బానోత్ మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని దుబ్బతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేవ్లా తండాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ జమ్ము కుటుంబ సభ్యులకు బుధవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, నగదును అందించారు. మహేందర్ మాట్లాడుతూ పేదలకు, అభాగ్యులకు సేవ చేయాలనే లక్ష్యంతో ట్రస్టు ముందుకెళ్తున్నదన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుగులోత్ వీరేశ్‌నాయక్, జాటోత్ రాహుల్‌నాయక్, భూక్యా వెంకట్‌నాయక్, లకావత్ వెంకట్‌నాయక్, నాగరాజునాయక్, విజయ్‌నాయక్, యాకూబ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో మాపేర స్థిరాస్తిని రిజిస్టరు తనఖా చేయుటకొని **శ్రీ/శ్రీమతి పన్నాటింటి అంజమ్మ, భర్త: చిన్న కొండయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద మాపేర చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

గ్రా॥ లక్ష్మక్కపల్లి, ఇ.నెం. 1-67/1కు చెందిన విస్తీర్ణం: 208.88 చ.గ.లు సరియగు 174.65 చ.మీ.లు ఖాళీస్థలంలో నిర్మితమైన రేకుల ఇల్లు కట్టుబడి 100 చ.అ.లు గల దానికి హద్దులు తూర్పు: పన్నాటింటి సోమయ్య గారి ఇల్లు, పడమర: పులిగిల్ల సోమయ్య గారి ఇల్లు, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: పన్నాటింటి రాములు గారి ఇల్లు హద్దులుగా గల పెంకులు ఇల్లు మరియు ఖాళీస్థలం గ్రామము & గ్రామ పంచాయతీ లక్ష్మక్కపల్లి, రెవెన్యూ మండలం, కొడకండ్ల, జనగాం జిల్లా, వ.జిల్లా ప్రజాపరిషత్తు కొడకండ్ల సబ్-రిజిస్ట్రారు, వరంగల్ జిల్లా రిజిస్ట్రారు గారి పరిధిలో గలది.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

నేడు జఫర్‌గఢ్ మండల సభ

జఫర్‌గఢ్, జనవరి 24 : మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరుకానున్నారని శ్రీధర్‌స్వామి తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOSTEL FOR SALE

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంటచేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సెల్: 8328620934

NTW-000

CHANGE OF NAME

★I, SWAPANASSREE YELLENKI, R/o. H.No. 3-339, Main Road, Parkal, Warangal-Hanumakonda-506 164, TS. Changed My Name as YERRA SWAPNA SRI.

NT-319345

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-323107*9

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255

NT-320381

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బాలికలను అన్నిరంగాల్లో ప్రోత్సహించాలి

- **బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలి**
- **జాతీయ బాలికా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్**

జనగామలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 24 : బాలురతో సమానంగా బాలికలకు అన్నిరంగాల్లో ప్రోత్సాహం అందించాలని, ఇందుకోసం తల్లిదండ్రులు అవకాశాలు కల్పించాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జనగామ పట్టణంలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. బాలుర తో సమాన అవకాశాలు కల్పించేలా అందరూ కృషి చేయాలని కోరారు. అప్పుడే వారు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆయన వివరించారు. భ్రూణ హత్యలతోపాటు బాల్య వివాహాలను నియంత్రించాలని, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, లైంగిక దాడులను అరికట్టాలని కోరారు. అక్రమ దత్తత, బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం 'బేటీ బచావో, బేటీ పడావో' ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభకనబరుస్తున్న పలువురు బాలికలను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డీఈవో రాము, డీఏవో వినోద్‌కుమార్, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి గౌసియాబేగం, బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కవిత, శ్రీలత పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేలా దీక్షతో పనిచేయాలని పలువురు కోరారు. జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను కేజీబీవీ ప్రత్యేక అధికారి నవీన వివరించారు. డాక్టర్లు స్వాతి, స్పందన, రమణ, ఉపాధ్యాయులు హైమావతి, ఆశ్లేష, మానస, సరిత, శైలజ, స్వప్న, ఆశలు రజిత, సరిత పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం(కేజీబీవీ)లో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీపీవో విక్టోరియా మాట్లాడుతూ విద్యతోనే బాలికా సాధికారిత సాధ్యమవుతుందన్నారు. అనంతరం బాల్య వివాహాలు, కులవివక్షపై విద్యార్థిని ల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషలాఫీసర్ అన్నపూర్ణ, బండ్లగూడెం సర్పంచ్ విజయ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ, అంగన్‌వాడీ టీచర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దూదిమెట్ల నరేశ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థినులు చదువులో రాణించాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రజిత, హేమలత, అరుణ జ్యోతి, ఉపేంద్ర, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినికి సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని కేజీబీవీ విద్యార్థిని జీ స్రవంతిని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్, ఇతర అధికారులు సన్మానించారని కేజీబీవీ ప్రిన్సిపాల్ రేణుక తెలిపారు. గత డిసెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో తమ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న స్రవంతి పాల్గొని మూడో స్థానంలో విజయం సాధించిందని ఆమె వెల్లడించారు. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవంలో సత్కరించారని పేర్కొన్నారు. కేజీబీవీ పీఈటీ జీ కొమురమ్మ పాల్గొన్నారు.

పాలకుర్తి : కేజీబీవీలో మాట్లాడుతున్న డాక్టర్ స్వాతి

లింగాలఘనపురం : వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

స్టేషన్‌ఘన్‌పూర్ : స్రవంతికి బహుమతి ప్రదానం

తరిగొప్పలలో మాట్లాడుతున్న ఎస్సై నరేశ్

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఏబీవీ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

శివశంకర్

జనగామ చౌరస్తా, జనవరి 24 : ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించే పరేడ్‌లో జనగామలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ కడారి శివశంకర్‌కు అరుదైన అవకాశం దక్కింది. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య, ఏఎన్‌వో బీ శ్రీ నివాస్‌గౌడ్ సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కళాశాలలో బీకామ్ సెకండ్ ఇయర్ చదువుతున్న శివశంకర్ ఢిల్లీలో జరిగే పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరపున పాల్గొంటారని తెలిపారు. పరేడ్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చేలా గత నెల (డిసెంబర్)19వ తేదీన శిక్షణ కోసం శివశంకర్ ఢిల్లీకి వెళ్లినట్లు పేర్కొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, జనవరి 24 : జిల్లాలో వివిధ రంగాల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారి పిల్లలకు ప్రతిభ (మెరిట్) ఆధారంగా రాష్ట్ర కార్మిక సంక్షేమశాఖ అందజేసే ఉపకార వేతనాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కే ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ (అగ్రికల్చర్/వెటర్నరీ/ నర్సింగ్/ హార్టికల్చర్), బీసీఏ, ఎంసీఏ, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, బీబీఏ, ఎంబీఏ, డిప్లొమా ఇన్ మెడికల్ లేబోరేటరీ టెక్నీషియన్, పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ లేబోరేటరీ టెక్నీషియన్ ఉత్తీర్ణులైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15వ తేదీలోపు సంబంధిత జిల్లా కార్మికశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

జర్మనీ, జపాన్‌లో నర్సింగ్ పోస్టులకు..

జనగామ చౌరస్తా, జనవరి 24 : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ కింద జిల్లాలోని నిరుద్యోగులకు జర్మనీ, జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాలు కల్పించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం డిప్లొమా చదివి, 22నుంచి 30ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాను వెబ్‌సైట్ ఐడీ tomcom.germany@gmail.com కు మెయిల్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8919047600 లేదా 9573945684 లేదా 6302292450లో సంప్రదించాలన్నారు.

కూనూరులో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల తనిఖీ

జఫర్‌గఢ్, జనవరి 24 : మండలంలోని కూనూరు, జఫర్‌గఢ్‌లో నిర్వహిస్తున్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు, మండల వ్యవసాయాధికారి దీప్తి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను అనుమతించిన గ్రామాల్లోనే నిర్వహించాలని వారు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకులు అజయ్, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

బీజేపీ మతతత్వ విధానాలను వ్యతిరేకించాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని, దీనిపై ఈ నెల 26నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు వివిధ రూపాల్లో ప్రజలకు వివరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. బుధవారం డివిజన్ కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా కార్మిక, కర్షక ఐక్యత మండల సదస్సును సీఐటీయూ మండల కార్యదర్శి కోడెపాక యాకయ్య అధ్యక్షతన నిర్వహించారు. రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా నియంత్రించడం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, టెలికాం, ఓడరేవులు, బొగ్గు, మైనింగ్, రైల్వే, రహదారులను ఆధునీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వంద రోజుల నుంచి 200రోజులకు పెంచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మారపాక మధుబాబు, జిల్లా కమిటీ సభ్యులు పోలాస కిష్టయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమార్, ప్రజా సంఘాల నాయకులు గుర్రం వెంకటనర్సు, గుర్రం లాజర్, శాతపురం రవి, వెలిశాల రాజు, రాంబాబు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం

జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డిని అభినందిస్తున్న సభ్యులు

రఘునాథపల్లి, జనవరి 24 : మండలంలోని సోమయ్యకుంటలో నిర్మిస్తున్న సంత్‌సేవాలాల్ ఆలయ నిర్మాణానికి బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, లింగాలఘనపురం జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి రూ. 50వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టిన తన ప్రాంతానికి సాయం చేస్తున్నానని తెలిపారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులతో పాటు గతంలో ప్రభుత్వ పరంగా సాయం అందించానని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గుగులోత్ బిక్కునాయక్, కేతావత్ నర్సింహానాయక్, గుగులోత్ రాజు, తిరుపతి, ఇరియా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీవో సింగం శ్రీనివాసరావు

జనగామ చౌరస్తా, జనవరి 24 : ఆర్టీసీ జనగామ డిపోలో బుధవారం డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో సింగం శ్రీనివాస్‌రావు హాజరై కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు మత్తు పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. తగినంత విశ్రాంతి తీసుకుంటేనే డ్రైవింగ్ చేయాలని కోరారు. అనంతరం పలువురు డ్రైవర్లకు పూలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జ్యోత్స్న, ఏడీఎం హుస్సేన్, మెకానికల్ ఇంజినీర్ శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత

బచ్చన్నపేట, జనవరి 24 : గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలకు తనవంతుగా శాలివాహన(కుమ్మరి) సంఘం చావు కుండతోపాటు ఆర్థిక చేయూతనిస్తామని సంఘం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం కులపెద్దలు సమావేశమై పలు అంశాలపై తీర్మానం చేశారు. వివాహం జరిగే ఇంటికి రూ.1200కే కుండలు, పట్నాలకు రూ.4వేలు, బోనం చేస్తే రూ.100కే పాత్రలు ఇవ్వాలని తీర్మానించినట్లు కులపెద్దలు ఎల్లయ్య, కిష్టయ్య, నర్సయ్య, సత్తయ్య, కరుణాకర్, ఎల్లయ్య, నర్సింహులు తెలిపారు. కార్యక్రమంలో నర్సయ్య, నవీన్, ఎల్లయ్య, సత్తయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : మండల కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నట్లు సీఐ సట్ల రాజు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించామన్నారు. ఆర్ఐ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు జాతీయ ఓటరు దినోత్సవం

బచ్చన్నపేట, జనవరి 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని తహసీల్దార్ విశాలాక్షి బీఎల్‌వోలకు సూచించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 26గ్రామ పంచాయతీల్లోని 47పోలింగ్ కేంద్రాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో ముగ్గులు వేయించి, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించి ఓటు ప్రాధాన్యతపై వివరించాలని ఆమె కోరారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 1 నవంబర్ 2020 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు, గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాలని సూచించారు. డిగ్రీ ఉత్తీర్ణత మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డుతోపాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో ఆన్‌లైన్ ద్వారా లేదా ఆఫ్‌లైన్‌లో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు అందించాలన్నారు. వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తులు అందించాలన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రవీణ్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 24 : బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని సముద్రాలకు చెందిన జలగం ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నీర్మాల రత్నం నుంచి బుధవారం నియామక పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక శ్రీశైలం, నియోజకవర్గ ఇన్‌చార్జి పీ రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుగు మహేందర్, నాయకులు దేవన్న, భిక్షపతి, సీహెచ్ చరణ్, తేజ, వంగాల కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, జనవరి 24 : మండలంలోని ఆలింపూర్ విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ